

సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,31 డిశంబర్ 2025

8 పేజీలు


### కన్నుల పండువగా

# ద్వారకానాధుని వైకుంఠద్వార దర్శనం







**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రధాన దేవాలయాల్లో ఒకటైన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయాన్ని ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం వేకువజాము నుండి భక్తులు క్యూలైన్లో భక్తులు బారులు తీరారు.వైకుంఠ ద్వారం ద్వారా దేవదేవుని దర్శించుకుని అనంతరం స్వామివారి నిజస్వరూప దర్శనాన్ని చేసుకున్నారు.గోవింద స్వాములు గోవింద నామస్మరణలతో శ్రీవారిని ఇరుముడితో దర్శించుకుని అనంతరం జంట గోపురాలు వద్ద ఏర్పాటుచేసిన హెూమంలో హెూమ ద్రవ్యాలు వేసి 41రోజులు భక్తి శ్రద్ధలతో దీక్షబూనిన మాలలు బ్రాహ్మణులతో తీయించారు. జిల్లా అధికారులు నాయకులు ఆలయాన్ని సందర్శించారు.ఆలయానికి విచ్చేసినవారికి అధికారులు ఘన స్వాగతం పలికి ఉత్తర ద్వార దర్శనంలో వెండి గరుడవాహనంపై కొలువైన స్వామి అమ్మవార్లను దర్శించుకుని స్వామివారి నిజస్వరూపం దర్శించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలకగా వారికి దేవాలయ ఈఓఎన్‌విఎస్‌ఎన్ మూర్తి - తరువాయి 2లో..

### అపర భద్రాద్రిలో

# తొలిసారి తెప్పోత్సవం

**ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం**







**చాట్రాయి,మేజర్‌న్యూస్:**మండలంలో అపర భద్రాద్రిగా పేరుందిన చనుబండ శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేతకోదండరామస్వామివారి ఆలయంలో తెప్పోత్సవ కార్యక్రమం తొలిసారి నిర్వహించినట్లు పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి తెలిపారు. ముక్కోటి ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి ఉత్సవ మూర్తులను ఆలయం నుండి కోలాటములు, మేళ తాళములు,భక్తుల రామనామస్మరణతో కోనేటి వద్దకు గైకొని వచ్చారు. తెప్పపై ఉత్సవమూర్తులను ఉంచి వేద మంత్రములతో కోనేరులో విహరింప చేశారు. వేలాదిమంది భక్తులుపాల్గొన్నతెప్పోత్సవ కార్యక్రమంలో భాగంగా కళ్ళు మిరిమిట్లు - తరువాయి 2లో..

### ప్రధానోపాధ్యాయుడు

# నాగేశ్వరరావు సస్పెన్షన్

**విద్యార్థులపై అసభ్యకర ప్రవర్తనకు డిఇఓ చర్య**

**పోడూరు,మేజర్‌న్యూస్:** పోడూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మైలే నాగేశ్వరరావు తన పాఠశాలలోని నాలుగు, ఐదు తరగతుల్లో చదువుతున్న విద్యార్థులను అసభ్యకర ప్రవర్తనతో భయభ్రాంతులకు గురి చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయము పాఠకులకు విధితమే. నేరారోపణకుగాను - తరువాయి 2లో..

# సుస్థిరత దిశగా పరుగులు తీస్తున్న కూటమి ప్రభుత్వం



**జిల్లా టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు, మేజర్‌న్యూస్ :**విజనరీ విధానాలు, పవర్ ఫుల్ ప్లానింగ్‌లతో కూటమి ప్రభుత్వ పాలన సుస్థిరత దిశగా పరుగులు తీస్తోందని, దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగానిలిచేందుకుఇవెంతో దోహదపడుతున్నాయని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు.దార్శనీకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీకి,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రణాళికాయుతమైన స్ఫూర్తి, యువనేత నారా లోకేష్ ఆధునిక టెక్నాలజీ ఆలోచనలు తోడై స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన దిశగా రాష్ట్రం గత ఏడాది కాలంలో కొత్తపుంతలు తొక్కుతోందని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. - తరువాయి 2లో..

### పశ్చిమ గోదావరిలో

# 19శాతం తగ్గిన నేరాలు

- ఆస్తి నేరాల్లో 26 శాతం, రోడ్డు ప్రమాదాల్లో 8 శాతం తగ్గుదల మహిళల భద్రతకు పెద్దపీటు25 కేసుల్లో నిందితులకు శిక్షలు
- ఏడాది కాలంలో రూ.42 లక్షల సైబర్ సొమ్ము రికవరీ
- వార్షిక నేర గణాంకాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి




**భీమవరం,మేజర్‌న్యూస్:**పశ్చిమ గోదావరి జిల్లాలో పోలీసు యంత్రాంగం అమలు చేసిన వ్యూహాత్మక ప్రణాళికలు, సాంకేతిక పరిజ్ఞానం ఫలితంగా గతేడాదితో పోలిస్తే 2025లో నేరాలు గణనీయంగా తగ్గాయి. జిల్లాలో మొత్తం నేరాల సంఖ్యలో 19.03 శాతం తగ్గుదల నమోదైందని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. మంగళవారం భీమవరంలోని ఆనంద ఇన్ హెూటల్‌లో నిర్వహించిన మీడియా - తరువాయి 2లో..

# నేడే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ



**జిల్లాలో 2,24,521 మంది లబ్ధిదారులకు**
**రూ.97.19 కోట్లు పంపిణీకి సిద్ధం**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :**ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి ఒకటికి బదులుగా ఒక్కరోజు ముందుగానే బుధవారం ఈనెల 31న పింఛన్లను అందజేయడం జరుగుతుందన్నారు. సచివాలయం సిబ్బంది 31వ తేదీ ఉదయం నుండి లబ్ధిదారులకు పంపిణీకి తగు ఆదేశాలుజారీచేయడం జరిగిందన్నారు.జిల్లాలో 2,24,521 మంది లబ్ధిదారులకు రూ.97.19కోట్ల సామాజిక పింఛన్లను సచివాలయం సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి స్వయంగా వెళ్లి పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. పింఛన్లు పంపిణీ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, గౌరవంగా పింఛన్లను అందించాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులకు ఏమైనా సమస్య ఉంటే వెంటనే జిల్లా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ దృష్టి తీసుకురావాలని తెలిపారు.

# సుస్థిరత దిశగా పరుగులు తీస్తున్న కూటమి ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

ఏలూరులో మంగళవారం ఒక ప్రకటన చేస్తూ 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యి ఎన్నో వర్గాల ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలిగించాయన్నారు. మరీముఖ్యంగా తల్లికి వందనం పేరిట ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కార్యక్రమం ద్వారా 67లక్షల 27వేల మంది విద్యార్థులకు 10వేల 90 కోట్ల రూపాయలు చెల్లింపులు చేసి ప్రభుత్వం కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం ద్వారా ప్రభుత్వం 11వందల 44 కోట్ల రూపాయలను ఖర్చుచేసిందని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేసే కూటమి ప్రభుత్వం వారికి ఉచిత బస్సు ప్రయాణంతో పాటూ ఏ ప్రాంతంలోనైనా పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించిందని చెప్పారు. మరీముఖ్యంగా అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేసే కూటమి ప్రభుత్వం 46లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 6వేల 310 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అన్నా క్యాంటిన్లను పునరుద్ధరించి రాష్ట్ర వ్యాప్తంగా 204 క్యాంటిన్ల ద్వారా ప్రతినిత్యం ఎంతో మంది కడుపులు నింపుతున్న ఖ్యాతి కూటమికే దక్కుతుందన్నారు. ఇక నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు యువనేత నారా లోకేష్ మెగా డీఎస్సీని ప్రతిష్టాత్మకంగా నిర్వహించి 15, 941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు కల్పించి రికార్డు సృష్టించారని చెప్పారు. అలాగే 5,757 మందికి కానిస్టేబుల్ ఉద్యోగ అవకాశాలు కల్పించి ఎన్నో కుటుంబాల్లో ఆర్థిక భరోసా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కనీసమాత్రంగా కూడా మరమ్మత్తులకు నోచుకోకుండా ప్రజలకు నిత్యం నరకాన్ని చూపిన రహదారుల విషయంపై కూటమి ప్రభుత్వం ఎంతో ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దీనిలో భాగంగానే వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు చేపట్టడంతో పాటూ మరో 3వేల కోట్లతో రహదారుల నిర్మాణం కూడా చేపట్టి ప్రజల ప్రశంసలు అందుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ విశాఖలో నిర్వహించిన సిఐఐ సమ్మిట్లో 610 ఒప్పందాలు చేసుకుని 13లక్షల 25వేల కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించడమే కాకుండా 16లక్షల 13వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించేలా కూటమి ప్రభుత్వం కృషిచేసిందన్నారు. రాష్ట్రానికే జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ పనులను మళ్ళీ గాడిన పెట్టి నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటూ డ్యాం నిర్మాణ పనులను కూడా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని మేళ్ళు కల్పించేందుకు కృషిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఈ నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని రాష్ట్ర ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఈ డా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం పాల్గొన్నారు.

# నల్లమిల్లి సతీష్ రెడ్డికి 'ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్' అవార్డు




కాకినాడ,మేజర్న్యూస్ : భారత ప్రభుత్వానికి చెందిన ఐ.సి.టి.అకాడమీ సంస్థ ది.30-12-2025న విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో 71వ ఐ.సి.టి.అకాడమీ బ్రిడ్జ్ కాన్ఫరెన్స్లో ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డును ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ అందుకున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ మరియు ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. "ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్" అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు గ్రహీత ప్రో.ఛాన్సలర్ డా. ఎన్.సతీష్ రెడ్డి మాట్లాడుతూ, అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో అసాధారణ నాయకత్వాన్ని మరియు విద్యా నైపుణ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆదిత్య అనుసరిస్తున్న ప్రభావవంతమైన ప్రయత్నాలను అభినందిస్తూ, ఐ.సి.టి. అకాడమీ బోర్డు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ అవార్డు తో మరింత సంస్కరణలతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి మరింత ఉత్సాహంగా ముందుకు వెళతామని అన్నారు. ఐసిటి అకాడమీ అనేది భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పరిశ్రమల సహకారంతో చేపట్టిన ఒక కార్యక్రమం. ఐసిటి అకాడమీ ఒక లాభాపేక్ష లేని సంస్థ. ఈ సంస్థ ద్వారా ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అవార్డు గ్రహీత డా. నల్లమిల్లి సతీష్ రెడ్డికి ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ నల్లమిల్లి శృతి, ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ నల్లమిల్లి కృష్ణ దీపక్ రెడ్డి, ఆదిత్య డిగ్రీ&పి.జి.కళాశాలల డైరక్టర్ డా॥ నల్లమిల్లి సుగుణ మరియు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో. ఎం.బి.శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్లు డా.ఎస్.రమాశ్రీ, డా.ఆదిరెడ్డి రమేష్, డా.రవి తంగజన్, రిజిస్ట్రార్ డా.జి.సురేష్, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు అభినందనలు తెలియజేశారు.

# పశ్చిమ గోదావరిలో 19శాతం తగ్గిన నేరాలు

మొదటిపేజి తరువాయి

సమావేశంలో ఆయన 2025 వార్షిక నేర గణాంకాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 2024లో జిల్లాలో 6269 కేసులు నమోదు కాగా, 2025 నాటికి ఆ సంఖ్య 5076కు తగ్గిందన్నారు. పటిష్టమైన నిఘా, ముందస్తు చర్యల వల్లే ఇది సాధ్యమైందని వివరించారు.

**గణాంకాల విశ్లేషణ – ముఖ్యాంశాలు:ఆస్తి నేరాలు:** పటిష్టమైన గస్తీ కారణంగా ఆస్తి నేరాలు 698 నుంచి 516కు తగ్గాయి (26% క్షీణత). సాధారణ దొంగతనాలు 28%, ఇళ్ల దొంగతనాలు 25% తగ్గుముఖం పట్టాయి.

**శరీర సంబంధిత నేరాలు:** ఇవి 14% తగ్గాయి. ముఖ్యంగా అల్లర్ల కేసులు 13 నుండి 2కు పడిపోగా, ఈ ఏడాది 'మర్డర్ ఫర్ గెయిన్' కేసులు సున్నాకి చేరాయి.ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు: సామాజిక భద్రతపై దృష్టి సారించడంతో ఈ కేసులు 72 నుంచి 33కు తగ్గి, 54% భారీ తగ్గుదల నమోదైంది.**రోడ్డు ప్రమాదాలు:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు 8%, మరణాలు 7%, గాయపడిన వారి సంఖ్య 20% తగ్గింది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై 31,208 ఈ-చలానాలు విధించి రూ.1.57 కోట్లు జరిమానా వసూలు చేశారు.

**మహిళల భద్రత – శిక్షలు:** మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఐటీఎస్ఎస్ఓ స్కోర్లలో 93.0శాతం సాధించామని ఎస్పీ తెలిపారు. మహిళలపై నేరాలు 9శాతం తగ్గాయని, అత్యాచార కేసులు 50శాతం మేర తగ్గాయన్నారు. సమగ్ర దర్యాప్తు, కోర్టులో పక్కా ఆధారాలు సమర్పించడం ద్వారా 25 మహిళా సంబంధిత, పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయి. వీరిలో ఆరుగురికి జీవిత ఖైదు, ఒకరికి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. లైంగిక నేరాలకు పాల్పడే 68 మందిపై రౌడీ షీట్లు తెరిచారు.

**సైబర్ నిఘా – రికవరీ:**సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపుతూ బాధితులకు చెందిన రూ.96.92 లక్షల నగదును బ్యాంకుల్లో హోల్డ్ చేయించామని, రూ.42.10 లక్షలను రికవరీ చేసి బాధితులకు అందజేశామని ఎస్పీ వెల్లడించారు. అలాగే సాంకేతికతను ఉపయోగించి రూ.77.25 లక్షల విలువైన 515 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. భీమవరంలో రిటైర్డ్ ప్రొఫెసర్ నుంచి రూ.78 లక్షలు కాజేసిన అంతర్రాష్ట్ర సైబర్ ముఠాను అరెస్ట్ చేయడం ఈ ఏడాది ప్రధాన విజయాల్లో ఒకటని పేర్కొన్నారు.**గంజాయి నిర్మూలన:**జిల్లాలో గంజాయి నిర్మూలన దిశగా పటిష్ట చర్యలు చేపట్టామని, ఏడాది కాలంలో 1236 కేజీల గంజాయిని ధ్వంసం చేసి, 60 మందిని అరెస్ట్ చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 3742 సీసీటీవీ కెమెరాలు, 3 డ్రోన్ల సహాయంతో నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.రానున్న ఏడాదిలో ఏఐ (ఏ ఐ) ఆధారిత దర్యాప్తు, టెక్నాలజీ ఆధారిత ఇంటెలిజెంట్ పోలీసింగ్పై దృష్టి సారిస్తామని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, డీఎస్పీలు ఎం.వి.వి సత్యనారాయణ, రఘువీర్ విష్ణు, జి.శ్రీ వేద, డి.విశ్వనాథ్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా
## ద్వారకానాధుని వైకుంఠద్వార దర్శనం

మొదటిపేజి తరువాయి

స్వామివారి ప్రసాదాలను జ్ఞాపికను అందించారు.అధికారులు గత కొన్ని రోజులుగా భక్తుల రద్దీ దృష్ట్యా భారీ క్యూలైన్లను ఏర్పాటు చేసి భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. భక్తులు దర్శనానంతరం శ్రీవకులమాత నిత్యాన్నదాన సదనము నందు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## అపర భద్రాద్రిలో తొలిసారి తెప్పోత్సవం

మొదటిపేజి తరువాయి

కొలిపేలా విద్యుత్ అలంకరణ, భారీ స్థాయిలో బాణసంచా కాల్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నూజివీడు సీఐ రామకృష్ణ, చాట్రాయి ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో రక్షణ చర్యలు చేపట్టారు. ఆలయ నిర్వాహకులు వనమా కేశవరావు పెద్ద ఎత్తున యువకులు, మహిళలు పాల్గొన్నారు. మంగళవారం తెల్లవారుజాము నుండి ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. అధిక స్థాయిలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు.కోటపాడుపాత, కొత్త రామాలయాల వద్ద వేకువజామునుండే రామనామ సంకీర్తనకార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదములను అందజేశారు.

## ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు సస్పెన్షన్

మొదటిపేజి తరువాయి

జిల్లా విద్యాశాఖఅధికారి ఈ.నారాయణ మైలే నాగేశ్వరరావును మూడు నెలలపాటు సస్పెన్షన్ విధించినట్లు పోడూరు మండల శాఖ అధికారి జి.విజయ్ కుమార్ తెలిపారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన దురుపూడి సిద్ధార్థ, దురుపూడి వెంకట అభిరామ్, వారి కుటుంబ సభ్యులు రూ. 1,02, 000లు విరాళంగా అందజేశారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లి దండ్రులకు అప్పగించిన'శక్తి టీమ్'

**పోలీసుల స్పందనపై బాలుడి తల్లిదండ్రులు ప్రశంసలు**



**ఏలూరు,మేజర్న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలో భక్తుల రక్షణ కోసం ఆర్.ఆర్. పేట లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తప్పిపోయిన ఆరేళ్ల బాలుడిని వివరాలను శక్తి టీమ్ సభ్యులు గంటల వ్యవధి లోనే వెతికి తల్లిదండ్రులకు అప్పగించారు.లక్ష్మీవారపు పేటకు చెందిన కె.సూర్య కృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనం నిమిత్తం ఆర్.ఆర్. పేట ఆలయానికి విచ్చేసారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో వారి 6 సంవత్సరాల కుమారుడు నవీశ్వర్ తప్పిపోయాడు. ఎంతవెతికినాబాబు కనిపించక పోవడంతో ఆందోళన చెందిన తండ్రి సూర్య కృష్ణ,అక్కడే విధుల్లో ఉన్న శక్తి టీమ్ సభ్యులకు సమాచారం ఇవ్వగా. బాధిత తండ్రి ఫిర్యాదుపై ఆలయప్రాంగణంలోని మైక్ ద్వారా బాబు వివరాలను అనౌన్స్ చేయించారు.బాబువేసుకున్నయూనిఫాం డ్రెస్ ఆధారంగా శక్తి టీమ్ సభ్యులు ఆలయ పరిసరాలను,చుట్టు పక్కల వీధులను పోలీసుల గాలింపులో బాబు సురక్షితంగా దొరికాడు. బాబును స్వాధీనం చేసుకున్న శక్తి టీమ్సభ్యులు,టూటౌన్ ఇన్స్పెక్టర్ అశోక్కుమార్సమక్షంలోవారితల్లిదండ్రులకు అప్పగించారు.

# జనవరి 14 నుండి 19 వరకు జాతీయస్థాయి కబడ్డీ పోటీలు



**నర్సాపురం, మేజర్ న్యూస్:** సంక్రాంతి సందర్భంగా శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 14 నుండి 19 వరకు జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న ట్లు కన్వీనర్, మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకు 32 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పంజాబ్, హర్యానా, యూపీ, తెలంగాణ, బీహార్ తదితర రాష్ట్రాలకు చెందిన 40 యువతి యువకుల టీంలు, జాతీయ అంతర్జాతీయ ఆటగాళ్లు ఈ పోటీలలో పాల్గొంటారు అన్నారు. ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల నుండి సంక్రాంతి పండుగకు విచ్చేసే వారికి ఈ పోటీలు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయని జానకి రామ్ తెలిపారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహభరితమైన వాతావరణం లో జరుగుతాయన్నారు. అసోసియేషన్ సభ్యులు పద్మజా బాల .వీర్ల వెంకయ్య. ఏవి కృష్ణారావు. జయరాజు. ఎస్ రాజు. తిరుమల రావు .తదితర కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాజీ కార్యవర్గ సభ్యులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి గోగులమ్మ ఉత్సవ కమిటీ కొత్త పల్లి యూత్ సభ్యులు. కోప్పి నీడి గోపి. కుంచె ఈశ్వరరావు. గంధం రవి రామారావు .అడబాల ప్రకాష్. బాబాజీ. ఎర్రం శెట్టి బాబులు. పొగాకు బుజ్జి. ఒ గ్గ సత్యనారాయణ. గన్నాబత్తుల వెంకటేశ్వరరావు. అరుణ కుమార్. వలవల ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యం ఎమ్మెల్యే శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** విద్యార్థులందరికీ క్రీడా నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. హై స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన సమీక్షించారు. వాటర్ ఫౌంటెన్ ప్రారంభించి మొక్కలు నాటారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆయన తెలియజేశారు. పి ఫోర్ విధానాల్లో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలను త్వరలోనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ బృహత్తర అభివృద్ధి కార్యక్రమాన్ని ఎంతో శ్రమతో, అంకితభావంతో నిర్వహిస్తున్న ఎన్ వి సత్యనారాయణ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, బొలిశెట్టి రాజేష్, తోట రాజా, పుల్లా బాబి, ఎన్ వి సత్యనారాయణ, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ఎంబర్ మన్నార్ స్వామి ఆలయంలో 'దేశం' నేత నాయుడు ప్రత్యేక పూజలు



**నరసాపురం, మేజర్ న్యూస్** :పట్టణంలోని ప్రముఖ వైష్ణవ ఆలయం శ్రీ ఆదికేశవ ఎంబెరుమనార్ స్వామివారి దేవస్థానము లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ప్రత్యేక పూజలు చేశారు.

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయుడు ని ఆలయ మర్యాదలు వేదమంత్రాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కామవరపుకోట, మేజర్ న్యూస్ :** కామవరపుకోట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ప్రాంగణంలో ఏపిటిఎఫ్ దైనందిని,క్యాలెండర్ 2026 ను మండల విద్యాశాఖ అధికారి.. 1 శ్రీ డి సుబ్బారావు, మండల విద్యాశాఖ అధికారి 2 సిహెచ్ ప్రశాంత్ కుమార్ , ఎంపీడీవో ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సత్యవేణి, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షురాలు ఎస్ ఎస్ ఎస్ సరళ మహాదేవి, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీ మళ్ళ. నాగేశ్వరరావు, సంఘ నాయకుల చేతుల మీదుగా ఏపీటీఎఫ్ 2026 దైనందిని మరియు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 1 డి సుబ్బారావు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఏపీటీఎఫ్ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి 2 సిహెచ్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. సత్యవేణి మాట్లాడుతూ 2026 సంవత్సరం అందరికీ మరి ముఖ్యంగా ఉపాధ్యాయులకు మేలు జరగాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బలరాం , విష్ణువర్ధన్ రావు, వెంకట్రావు, ఉమాదేవి, రాజరత్నం, ధర్మారావు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## బీసీ నవచైతన్య వేదిక జిల్లా నేత 'అల్లాడ'కు మాతృవియోగం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** బీసీ నవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు అల్లాడ సూర్య భాస్కరరావు మాతృ మూర్తి వరలక్ష్మి (68) మార్టేరులో సోమవారం రాత్రి స్వల్ప అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భర్తగతంలోనే మరణించారు. ఈమె అంగన్వాడీ ఆయాగా సేవలు అందిస్తున్నారు.వర లక్ష్మి మృతి పట్ల స్థానిక చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు తమ సంతాపం తెలిపారు.

## వాసవి మాత ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారదర్శనం చేసుకునేందుకు అనుకూలంగా వెంకటేశ్వర స్వామి ప్రతిమను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి భక్తులతో ఆలయం కిటకిటలాడింది. శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఏర్పాటు చేసే రీతిగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర స్వామి ప్రతిమ ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజారి కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, ఓయ్ పేరూరు కాశయ్య, అధ్యక్ష కార్యదర్శులు ఆలయ కమిటీ వారు పెద్ద సంఖ్యలో పూజారి కార్యక్రమాలు నిర్వహించారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న నాయకర్ కుటుంబం



**తిరుపతి, నర్సాపురం, మేజర్ న్యూస్ :**వైకుంఠ ఏకాదశి పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ముక్కోటి సందర్భంగా గ్రామోత్సవం

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణములో వేంచేసి యున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మంగళవారం సాయంత్రం , ముక్కోటి ఏకాదశి సందర్భముగా శ్రీ స్వామి నంది వాహనము పై పార్వతి పరమేశ్వరులు, శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మి జనార్ధన స్వామి వారులను వాహనాములపై గ్రామొ త్సవము నిర్వాహించారు,ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు,ఆలయ చైర్మన్ మీసాల రామ చంద్రరావు,సూపెరనెంట్ వాసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు,

# సావిత్రిబాయి పూలే అవార్డుకి ఎంపికైన నందిని టీచర్...



**పాలకొల్లు,మేజర్న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు పనిచేయుచున్న జి .నందినికి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు వచ్చినట్లు తెలిపారు, గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును ఆంధ్రప్రదేశ్. తెలంగాణ రాష్ట్ర%శీ% , కర్ణాటక రాష్ట్రంలో ఉన్న జిల్లాల ఆధారంగా ప్రతి జిల్లాకు ఐదుగురు చొప్పున జనవరి మూడో తేదీన తుమ్మల పల్లి కళాక్షేత్రము విజయవాడ నందు జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చెప్పారు. జి నందిని విద్యార్థులను క్రమశిక్షణతో పాటు విద్యార్థుల, మానసిక, శారీరక, భౌతిక పరిస్థితులను బట్టి అభ్యసన కృత్యాలు సాధించడంలో ముందు వరసలో ఉన్నారని. అలాగే అభ్యసన కృత్యాలకు అనుగుణంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారుచేసి . విద్యార్థుల స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు బోధించడంలో దిట్ట ఈమె. కనుక గురు చైతన్య ఆర్గనైజేషన్ వారు ఉత్తమ ఉపాధ్యాయునికి ఎంపిక చేశారని ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చెప్పారు.

ఈ అవార్డు సాధించి నందుకు భారీ నీటి వనరుల శాఖామాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు. ఎంఈఓ గుమ్మల్ల వీరస్వామి.ఎంఈఓ 2 శర్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. జివి ఎస్ వి ఆర్ ఎం స్కూలు ఉపాధ్యాయులు.దాతలు .తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థుల కోసం జ్ఞానం కార్యక్రమం



**భీమడోలు,మేజర్‌న్యూస్:** విద్యార్థులలో కరెన్సీ, నాణాలపట్ల జ్ఞానం, విజ్ఞానం పెంచేందుకు, పొదుపు అలవాటు చేసేందుకు, ఆర్థిక అవగాహన కల్పించేందుకు, చరిత్ర గురించి తెలుసుకునేందుకు జ్ఞానం కార్యక్రమం పేర

భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల వేదికగా మంగళవారం కరెన్సీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు, పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ తెలిపారు. పురాతన నాణాల,కరెన్సీ సేకరణ కర్తగా గుర్తింపు పొందిన ఏలూరు కు చెందిన మహమ్మద్ అలీ ఖాన్ సహకారంతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. దీనిలో ఆయన సేకరించిన సుమారు రూ. ఐదు లక్షల విలువ గల నాణాలు ,కరెన్సీని విద్యార్థుల సందర్శనార్థం ఏర్పాటు చేశారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, కొందరు ఔత్సాహిక విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ ఆధ్వర్యంలో కరెన్సీ మరియు నాణాల ప్రాముఖ్యత గురించి సందర్శికులకు వివరించారు. దీనిలో భాగంగా ఒకే నెంబర్ తో కూడిన 181 కరెన్సీ నోట్లు ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల కాలంలో విడుదల చేసిన వెయ్యి రూపాయల స్మారక నాణాన్ని.(దీనిని 8 వేల రూపాయలకు ఆయన కొనుగోలు చేశారు.). దీంతోపాటు రిజర్వ్ బ్యాంక్ 2010 సంవత్సరంలో బృహదీశ్వరాలయం , 23లో జైన చర్య, 2015లో పూరీ జగన్నాథ యాత్ర, 2025 లో రాజేంద్ర చోళుని ముఖచిత్రంతో కూడిన. వెయ్యి రూపాయల నాణాలను ప్రదర్శనలో ఉంచారు ముంబై టంకసాల లో నుంచి తొలుత ముద్రించిన రూ. 175 నాణం, ప్రధానమంత్రి ఆజాదికి అమృత్ మహోత్సవం సందర్భంగా విడుదల చేసిన రెండు ,ఐదు, పది ,ఇరవై రూపాయల కరెన్సీ, వివిధ ఫ్యాన్సీ నెంబర్లతో కూడిన కరెన్సీ, ఎన్సిసి స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విడుదల చేసిన 75 రూపాయల స్మారక నాణం, యోగాంధ్ర 2025 సందర్భంగా విడుదల చేసిన స్మారక నాణాలు, కరెన్సీ నోట్ల తో తయారుచేసిన వివిధ అలంకరణలు ప్రదర్శనకు ఉంచారు. ఇవన్నీ సందర్శకులను ఆకట్టుకున్నాయి.

## భీమవరం మావుళ్లమ్మ ఆలయానికి నూతన పాలకమండలి

ు 13 మంది సభ్యులతో కూడిన కమిటీ నియామకం



**భీమవరం,మేజర్ న్యూస్** :పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ మావులమ్మ అమ్మవారి దేవ స్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన ధర్మకర్తల మండలిని (ట్రస్ట్ బోర్డ్) నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ (దేవాదాయ) శాఖ విడుదల చేసిన జీవో ఆర్.టి.నెం. 1640 ప్రకారం మొత్తం 13 మందితో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ పాలకమండలిలో సభ్యులుగా బొండాడ నాగభూషణం, రామాయణం శ్రీనివాసరావు, వూడిసి మణికంఠ మీనాక్షి, అతికెల ఆంజనేయ ప్రసాద్, గుడిసి జానకి నాగ శిరీష, కారెంపూడి ఆదిలక్ష్మి, అరసవల్లి బాల సుబ్రహ్మణ్యం, మృత్పతి గుణేశ్వరరావు, మల్లువలస లక్ష్మీ నిర్మల, గొంతిన రమణ, యండా సత్యవతి, ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, పాపోలు ఏడుకొండలు నియమితులయ్యారు. వీరితో పాటు ఆలయ ప్రధాన అర్చకుడు ఎం. మల్లికార్జున శర్మ ఎక్స్–అఫీషియో సభ్యుడిగా వ్యవహరిస్తారు. నూతనంగా నియమితులైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## పొరపాటున వేరే ఖాతాకు వెళ్ళిన నగదు రికవరీ

బాధితుడికి రూ.8వేలు అందజేసిన

సైబర్ సెల్ సీఐ జి.దాసు



**ఏలూరు, మేజర్‌న్యూస్:** సాంకేతికతను ఉపయోగించుకుని సైబర్ నేరాలను అరికట్టడమే కాకుండా, పొరపాటున ఆర్థిక నష్టానికి గురైన బాధితులకు ఏలూరు జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు భరోసా కల్పిస్తున్నారు.

కైకలూరు మండలం, సింగాపురం గ్రామానికి చెందిన బి. మల్లికార్జున రావు ఫోన్ పే ద్వారా ఒక వ్యక్తికి డబ్బులు పంపబోయి, పొరపాటున మొబైల్ నెంబర్ తప్పుగా నమోదు చేయడంతో రూ.8 వేలు వేరే వ్యక్తి ఖాతాలోకి బదిలీ అయ్యాయి. తాను పంపిన వ్యక్తికి నగదు చేరలేదని తెలుసుకున్న బాధితుడు వెంటనే ఏలూరు సైబర్ సెల్ పోలీసులను ఆశ్రయించారు.బాధితుడి ఫిర్యాదుపై సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ జి. దాసు, మహిళా ఎస్ఐ వల్లి పద్మ తక్షణమే స్పందించారు. నగదు పొందిన వ్యక్తి వివరాలను సాంకేతిక పరిజ్ఞానంతో సేకరించి, సదరు వ్యక్తితో మాట్లాడి బాధితుడి నగదును రికవరీ చేసి ఈ రోజు రికవరీ చేసిన నగదు బాధితుడు మల్లికార్జున రావుకు సీఐ అందజేశారు. తన కష్టార్జితాన్ని తిరిగి ఇప్పించినందుకు బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నోరు తిరగని పేరు పెట్టేరు..

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు “మహాత్మా గాంధీ “ పేరునే ఉంచాలి..**

**జోగాడ ఉమామహేశ్వరరావు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు వికసితు భారత్ గ్రామీణ రోజుగార్ అండ్ ఆజీవికా మిషన్ గా మార్చడం అలాగే విది విధానాల్లో 40 శాతం షేర్ రాష్ట్ర ప్రభుత్వమే భరించ మనడం వలన ఆంధ్రా లో ఈ పథకం అమలులో వెనక పడొచ్చు.. ఎందుకంటే .. ఇప్పటికే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అలాగే ఎన్నో ప్రభుత్వ భూములు ప్రైవేటు ఫరం చేయడమే కాకుండా ., ఉన్న పాత పథకాల్లో కోత విదించడమో లేదా ఆ పథకాలు తీసేయడమో చేస్తుంది.. అందుకే ఈ ఉపాధి హామీ పథకం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం షేర్ భరించాలంటే.. ఈ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం సక్రమంగా జరగక పోవచ్చు..

తద్వారా చాలా మంది గ్రామాల నుంచి వలసలు ఎక్కువ అవుతాయి..

కావున యథాతథంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా పేరును ఉంచేసి., ఎప్పటి వలె 100 శాతం నిధులు కేంద్రమే ఇచ్చినట్టైతేనే ఈ ఉపాధి హామీ పథకం విజయవంతం అవుతుంది.. తద్వారా ఉత్తరాంధ్ర , రాయలసీమలోనే కాదు కోస్తాంధ్ర నుండి కూడా గ్రామ ప్రజలు వలసలు తగ్గుతాయనీ జోగాడన్నారు,

## కొప్పర్రులో 24 ఏకం నిర్వహణ

ప్రత్యేక పూజలు చేసిన పోలిశెట్టి దంపతులు





**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పర్రు గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తెల్లవారుజాము నుండి బుధవారం తెల్లవారుజాము వరకు 24 గంటల ఏకాం కార్యక్రమం నిర్వహించారు. జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసాపురం, తూర్పు తాళ్లు ప్రాంతాలకు చెందిన మహిళలు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద 24 గంటల పాటు ప్రత్యేక భక్తి కీర్తనలు ఆలపించారు. పోలిశెట్టి బుల్లి సత్యం, విజ్ఞేశ్వర రావు కుటుంబాల ఆర్థిక సహాయంతో అఖండ అన్న సమారాధన నిర్వహించారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి సుమారు 2000 మంది ఈ అన్న సమారాధనకు హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలకు సన్మానం చేశారు. పోలిశెట్టి శ్రీనివాస దంపతులు 24 గంటలపాటు ఉపవాసం ఉండి పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## సిద్ధాంతంలో విష్ణు సహస్రనామ పారాయణ



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీ కృష్ణమందిరంలో విష్ణు సహస్రనామ పారాయణ, భగవద్గీత పారాయణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ఆదిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా వి.సుబ్బారావు వైకుంఠ ఏకాదశి యొక్క విశిష్టతను వివరిస్తూ, ఈ పర్వదినం ఆధ్యాత్మికంగా ఎంతో మహత్యం కలదని, భక్తి భావంతో చేసిన పారాయణలు మోక్ష మార్గాన్ని ప్రసాదిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోట్ల శ్రీనివాసరావు, సత్యవాణి, వర్ధనమ్మ, వరలక్ష్మి, చిన్నారి పాల్గొనగా, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మహిళా మండలి, శ్రీ సీత లింగేశ్వర స్వామి భజన మండలి, లలిత విష్ణు సహస్రనామ మహిళా మండలి సభ్యులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా ముగిసింది.

## పెదలింగంపాడులో విద్యుత్ సమస్యకు పరిష్కారం



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు మండలం పెదలింగంపాడు గ్రామస్తులు ప్రజా పరిష్కార వేదిక నందులో వోల్టేజ్ సమస్య పరిష్కారం కొరకు చేసిన ఫిర్యాదు పై చర్యలు తీసుకున్నారు. ఆ ఫిర్యాదు పై విద్యుత్ శాఖ స్పందించి మరొక నూతన 63 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిపై గ్రామస్తులు జాయింట్ కలెక్టర్‌కి గ్రామస్తులుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సూపరిండెంట్ ఇంజనీర్ సాలమన్ రాజు, ఏ డి ఈ భీమడోలు మల్లేశ్వర రావు, ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు శక్తివంతమైన ఆయుధం



జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక జిల్లా పౌరసంబంధాధికారి కార్యాలయంలో మంగళవారం ఆర్టీఏ చట్టం 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అవగాహన ర్యాలీని జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వంలో పారదర్శకత, అధికారులలో జవాబుదారీతనాన్ని ప్రోత్సహించ డానికి పౌరులకు సమాచార సాధికారతను అందించడానికి ఉద్దేశించబడిన మంచి కార్యక్రమం అని అన్నారు. అధికారులు సకాలంలో సమాచారం అందించి, పౌరులకు సంతృప్తికరమైన సేవలు అందించాలని కోరారు.

ఈ చట్టం ద్వారా ఎంతో మందికి ప్రయోజనం పొందుతున్నారని, ఇది సుపరి పాలనకు కీలకమని తెలిపారు. అధికారులు నిర్ణీత సమయంలో సమాచారం యివ్వాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే ఆర్టీఏ చట్టప్రకారం ఆయా అధికారులకు శాఖాపరమైన చర్యలు ఉంటాయని ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు.డివిజనల్ పౌరసంబంధాధికారి సి.హెచ్.కనకదుర్గ ప్రసాదు లింగం మాట్లాడుతూ ధరఖాస్తు రుసుంగా 10 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, దారిద్య రేఖకు దిగువ కలిగిన పౌరులు తమ రేషన్ కార్డును నకలును ధరఖాస్తుకు జతచేస్తే ఉచితంగా కోరిన సమాచారాన్ని పొందవచ్చునని తెలిపారు. పౌరులు తమకు కావలసిన సమాచారాన్ని మాత్రమే కోరాలని, అనవసరమైన సమాచారం కొరకు అర్జీలు పెట్టుకుంటే విలువైన సమయం ఇరువురికి వృధా అవుతుందని ఆలోచన చెయ్యాలని కోరారు.

ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంటు డి.లక్ష్మి, టైపిస్టు డి.సౌరిప్రసాదు, సిబ్బంది ఆర్.మల్లిబాబు, యస్.గంగాధర్, పి.సాగర్, వి.సధ్యకమల, పి.శారద, వి.యస్.ప్రభాకర రావు, యం.మరియ రేష్మ, వి.వి.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ న్యాయ సలహాదారు గోపాలకృష్ణ మృతికి సంతాపం



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు శాఖ న్యాయ సలహాదారు గోపాలకృష్ణ మృతి పట్ల జిల్లా పోలీస్ అధికారులు ప్రగాఢ సంతాపంతెలిపారు.

ఏలూరు జిల్లా పోలీస్‌శాఖలో న్యాయ సలహాదారుగా విశేష సేవలందిస్తున్న కె.గోపాలకృష్ణ మంగళవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.

## జాజు రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు, మేజర్ న్యూస్:** స్థానిక ఆర్ఆర్ పేట ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న జూజు కేఫ్ క్రోనో జైల్ మంది రెస్టారెంట్ ను మంగళవారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జాజూ కేఫ్ క్రోనో జైల్ మంది రెస్టారెంట్ టీం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో రుచికరమైన బిర్యాని అందజేయాలనే ఉద్దేశంతో అధునాతనమైన హంగులు, సౌకర్యాలతో ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఏలూరు ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని జాజు రెస్టారెంట్ టీమ్ తెలియజేశారు.

## స్వీట్ షాపులు, బేకరీలు తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్



**భీమవరం, మేజర్‌న్యూస్ :**జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు భీమవరం పట్టణంలో గల స్వీట్ షాప్ లు,బేకరిలను ఆకస్మికంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఏఎస్ఆర్ రెడ్డి తనిఖీ లు చేశారు. కేక్‌లు స్వీట్స్ నందు రంగులు వాడకూడదని,నిలువ ఉంచిన కేక్స్ విక్రయించడం నేరము అని తెలియచేశారు. నూతన సంవత్సరం రోజున తాజా కేక్స్, స్వీట్స్ విక్రయించవలసినదిగా తెలియచేయడం జరిగినది.

మిఠాయి పోట్లం స్వీట్ స్టాల్ నందు ఐస్ బర్ఫీ స్వీట్ ను శాంపిల్ తీసి స్టేట్ ఫుడ్ లాబరేటరీ కి పంపడం జరిగినది. ప్రతి ఒక్కరూ తప్ప కుండా శుభ్రత పాటించ వలసినదిగా తెలిపారు. లేని ఎడల కటిన చర్యలు తీసుకుంటామని రెడ్డి హెచ్చరించారు.

# కాలుష్యం నుండి రక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు




ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు పర్యావరణం పరిరక్షణపై "నేటి రక్షణ- రేపటి భద్రత" అవగాహన సదస్సును నిర్వహించారు. గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి పౌరులు పైన ఉందని, ఒకసారే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు వాడకాన్ని నిరోధించాలని, రీసైకిలింగు విధానాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు,మన కూడా ఉందని తెలియజేశారు.కర్మాగారాలు నుండి వచ్చేటువంటి వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతనే బయటకు విడుదల చెయ్యాలని, కాలం చెల్లిన వాహనాలను ఉపయోగించడం తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చుని సూచించారు. నేటి సమాజాన్ని కాలుష్యం నుండి రక్షించడం ద్వారా భావితరాలకు ఉన్నత భవిష్యత్తును అందించ గలమని కావున సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా జీవించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పర్యావరణ పరిరక్షణ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ సంబంధిత పరిశ్రమలు ఆసుపత్రులు మొదలైన వాటిపైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు.అయినప్పటికీ ప్రజలలో ఇంకా చైతన్యం రావాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వెంకటేశ్వరరావు,ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంటు ఏ.విజయభారతి, ఏలూరు జిల్లా డిడిఓ ఏబీపీవీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ కాపు అనిత క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**నర్సాపురం, మేజర్‌న్యూస్:** వైంకుఠ ఏకాదశి సందర్భంగా నర్సాపురంలో వేంచేసి యున్న శ్రీ ఆదికేశవ ఎంబరు మన్నారు స్వామి కోవెల దగ్గర యాచకులకు యునైటెడ్ కాపువనితా క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టి.డి.పి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు హాజరై మాట్లాడుతూ కాపు వనితా క్లబ్ సేవలను కొనియాడారు. కాపు వనితా క్లబ్ ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల తండ్రి పుప్పాల పానకాలరావు జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున వనితా క్లబ్ ద్వారా ఈ సేవాకార్యక్రమం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు వనితాక్లబ్ ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల, కార్యదర్శి రంగినీడి భరణి , సహకార్యదర్శి గంటా వెంకటరమణ, సభ్యులు ఆర్కవ్ వాణి, చింతాలక్ష్మి, మేడిచర్ల వాణి ,పూజిత, కుసుమ , వరలక్ష్మి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,ఆకన సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పొరపాటున వేరే ఖాతాకు వెళ్ళిన రూ. 50వేల నగదు రికవరీ

### బాధితురాలికి అందజేసిన సైబర్ సెల్ సీఐ దాసు



**ఏలూరు, మేజర్ న్యూస్ :**డిజిటల్ చెల్లింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూనే, పొరపాటున నగదు పోగొట్టుకున్న బాధితురాలికి ఏలూరు సైబర్ క్రైమ్ పోలీసులు అండగా నిలిచారు. నగదును తిరిగి రికవరీ చేసి బాధితురాలికి ఏలూరు జిల్లా సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ దాసుఅందచేశారు.ఏలూరుకు చెందిన బి.సురేఖ అనే మహిళ తన ఫోన్ పే ద్వారా ఒకరికి నగదు పంపబోయి, పొర పాటున మరొకరికి రూ. 50 బదిలీ చేశారు. ఆందోళన చెందిన బాధితురాలు ఏలూరు సైబర్ సెల్ పోలీసులను ఆశ్రయించగా, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ జి.దాసు తక్షణమే స్పందించారు. సాంకేతిక ఆధారాల ద్వారా నగదు జమ అయిన వ్యక్తి వివరాలను సేకరించి, వారితో మాట్లాడి బాధితురాలి సొమ్మును రికవరీ చేశారు.పోగొట్టుకున్న నగదు తిరిగి దక్కడంతో సురేఖ సైబర్ క్రైమ్ పోలీసులకు, ప్రత్యేకంగా సీఐ దాసు కి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ కు బొలేరో వాహనం బహుకరించిన డిసిసిబి మాజీ చైర్మన్ 'కరాటం'



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** డిసిసిబి మాజీ చైర్మన్,పోలవరం ఏఎంసీ మాజీ చైర్మన్,ఏజెన్సీ మెట్ట ప్రాంత అభివృద్ధి ప్రదాత కరాటం రాంబాబు జన్మదిన వేడుకలు మంగళవారం జంగారెడ్డిగూడెంలోని ఆయన స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుండి పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ,జనసేన పార్టీ నాయకులు మేకా ఈశ్వరయ్య, జడ్పిటిసి పోల్నాటి బాబ్జి, కరాటం సాయి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాంబాబు తన పుట్టినరోజు సందర్భంగా జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ కు సుమారు రూ.10 పది లక్షల విలువ గల బొలేరో వాహనం బహుకరించారు. వాహనాన్ని సిఐ ఎంవి వాహనాన్నిసుభాష్ కు అందజేశారు. ఈ సందర్భంగా కరాటం రాంబాబును సిఐ సుభాష్,ఎస్ఐ వీర వరప్రసాద్ అభినందించారు.

# గవరవరం పంచాయతీకి 5 ఏళ్లుగా సర్పంచ్ లేరు





**- కార్యదర్శులు 3 నెలలకొకరు, ఇన్-చార్జి**
**-సిబ్బంది - కూర్చోడానికి చోటు చాలని కార్యాలయం**
**- అసంపూర్తిగానే రూ.40లక్షలతో నిర్మించిన భవనం**

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** కొయ్యలగూడెం మండలం గవరవరం పంచాయతీ మండల కేంద్రానికి కూతవేటు( 1కి.మీ)దూరంలోనే ఉంది. ఈపంచాయతీ పరిధిలో గవరవరం, చొప్పరామన్నగూడెం, వెంకయ్యపాలెం గ్రామాలు ఉన్నాయి. ఈ మూడు గ్రామాల మొత్తం జనాభా 5582 మంది. వీరిలో చొప్పరామన్నగూడెం జనాభా 1436 మంది ఉన్నారు. ఈ పంచాయతీలో పాలన, అభివృద్ధి కార్యక్రమాలు 5ఏళ్ళ క్రితం వరకూ బాగానే జరిగాయి. కానీ, 5ఏళ్ళ క్రితం తమకు వేరే పంచాయతీ ఏర్పాటు చేయాలని చొప్పరామన్నగూడెం నాయకులు, ప్రజలు విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో మిగిలిన గవరవరం, వెంకయ్యపాలెం గ్రామాలను కొత్తగా ఏర్పాటు చేయదానికి తలపెట్టిన పరింపూడి (కొయ్యలగూడెం) నగర పంచాయతీలో విలీనం చేయాలని చొప్పరామన్నగూడెం గ్రామానికి చెందిన నాటి గవరవరం పంచాయతీ కీలక నేత ఒకరు నిర్ణయించినట్లు గవరవరం గ్రామ ప్రజలకు తెలిసింది. తమన సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయం చేయడంపట్ల గవరవరం, వెంకయ్యపాలెం గ్రామ పెద్దలు ఆ నాయకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీని విభజించడానికి వ్యతిరేఖంగా హైకోర్టును ఆశ్రయించారు. ఫలితంగా హైకోర్టు పంచాయతీ విభజనను నిలిపివేస్తూ స్టే విధించింది. దీని ప్రభావంతో 5 ఏళ్ళ నాడు ఈ పంచాయతీకి ఎన్నికలు జరపలేదు అధికారులు. ఎన్నికలు జరగకపోవడంతో గత 5 సం.రాలుగా ఈ పంచాయతీ నిధులు కొరతతో తాగునీరు, విద్యుత్ సరఫరా, డ్రెయిన్లు నిర్వహణ, పారిశుధ్యం వంటి కనీస సౌకర్యాలు కూడా అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉండగా 3 దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రస్తుత పంచాయతీ కార్యాలయ భవనం గ్రామ సచివాలయంగా మారటంతో గ్రామ కార్యదర్శితో పాటు సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంటు, ఇంజనీరింగ్ అసిస్టెంటు, వీఆర్ఓ, సర్వేయర్ పంచాయతీ బిల్ కలెక్టర్ ఇంకా ఇతర శాఖల ఉద్యోగులు కూర్చోవటానికి గానీ, వారు అధికారిక కార్యక్రమాలు చేసుకోవటానికి కనీస చోటు లేక ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి కూర్చోవడానికి కూడా గది కూడా లేని పరిస్థితి ఇక్కడ ఉంది. ఎన్నికలు జరిగి, పాలకవర్గం ఏర్పాటైతే సర్పంచ్, కార్యదర్శి, సమావేశాలు నిర్వహించుకోవడానికి గదులు కానీ కనీస సౌకర్యాలు లేవు. చొప్పరామన్నగూడెంలో కూడా పంచాయతీ సచివాలయాన్ని ఏర్పాటుచేశారు. గత ప్రభుత్వం ఈ పంచాయతీ అవసరాల కోసం వెంకయ్యపాలెం గ్రామంలో పంచాయతీ సచివాలయ భవన నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేసింది. ఆ భవన నిర్మాణం కూడా కొంత వరకూ జరిగి, నిధులు లేమితో 3 సం.రాల క్రితమే పనులు నిలిచిపోయాయి. ఫలితంగా నూతన భవనం కూడా అక్కరకు రాకుండా పోయింది. ఫలితంగా పంచాయతీకి గూడు కొరత సమస్య ఏర్పడింది. ఈ పంచాయతీకి ఎన్నికలు జరగకపోవడంతో సర్పంచ్ లేక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, అజమాయిషీ లేకపోవడంతో ఎక్కడికక్కడ అస్తవ్యస్తంగా మారింది. ఎన్నికలు జరగనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఈ పంచాయతీకి మంజూరయ్యే తలసరి నిధులు, గ్రామీణ ఉపాధి హామీ నిధులు, ఇతరఅభివృద్ధి నిధులు ప్రత్యేక గ్రాంటుగా వచ్చే రూ.20లక్షలు నిలిచిపోయాయి. ఫలితంగా గత 5ఏళ్ళలో రూ.కోటికి పైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి వచ్చే గ్రాంటులు, నిధులు రావటంలేదు. ఇక రావు కూడా. గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తిగా స్థంభించిపోయాయి. ఇంటర్నల్ రోడ్లు దెబ్బతిన్నాయి. గ్రామంలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది. నెల పాటు ప్రజలకు తాగునీటి సరఫరా సక్రమంగా సాగటం లేదు. విద్యుత్ దీపాలు లేక చీకట్లు అలముకుంటున్నాయి. ఇవ్వన్నీ ఒక ఎత్తయితే ఈ పంచాయతీకి స్థిరంగా కార్యదర్శి నియామకం ఈ 5ఏళ్ళలో జరగలేదు. గత 5ఏళ్ళ నుంచి ఇప్పటివరకూ ఈ పంచాయతీకి ఇతర గ్రామాల నుంచి 6గురు కార్యదర్శులు ఇన్-చార్జీలుగా పనిచేయడమే ఇందుకు నిదర్శనం. 6 ఏళ్ళ క్రితం నియమితులైన ఒక కార్యదర్శి 15 రోజుల క్రితం బదిలీ అయ్యారు. ప్రస్తుతం కుంతలగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఇక్కడి ఇన్-చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇన్నిసమస్యలతో అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పాలన సజావుగా జరగడంలేదు. నిధుల కొరత వేధిస్తుంది. కనీసం ఒక కార్యదర్శిని ఇన్ చార్జిగా కాకుండా, స్థిరంగా ఏడాది పాటు పనిచేసేటట్లు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని పంచాయతీలోని ప్రజలు కోరుతున్నారు.

## ప్రశాంతంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం మంగళవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో విద్య, వైద్య, గృహ నిర్మాణ,ఆర్‌డబ్ల్యుఎస్, ఐసిడిఎస్,ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్,వెలుగు, విద్యుత్,వ్యవసాయ, ఉద్యానవన ,రెవిన్యూ,తో బాటు వివిధ శాఖల అధికారులు మండలంలో తమ తమ శాఖల ద్వారా జరిగే అభివృద్ధి ప్రగతిపై సమావేశం లో వివరించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, పెదవేగి మండల టిడిపి అధ్యక్షులు ఈడ్పుగంటి అనీల్,పెదవేగి సొసైటీ అధ్యక్షులు తాతా సత్యనారాయణ,రామసింగవరం ఎంపి టిసి గుర్రం మాధవరావు,ఎమ్ పిడిఓ నాగేంద్రకుమార్‌తో బాటు ఎమ్ పిటిసి సభ్యులు నెక్కలపూడి రాజారత్నం,ఉప్పులూరి సామ్రాజ్యం,గెద్దం సుజాత,రామసింగవరం సర్పంచ్ అడపా శ్రీనివాసరావు,తాళ్లగోకవరం సర్పంచ్ నెక్కలపూడి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని దినాలు అమలు



**చేయాలి ఏలూరు,మేజర్ న్యూస్ :**
బ్యాంకు ఉద్యోగస్తులకు వారానికి ఐదు రోజులు పని దినాలు కల్పించుటకు కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ జిల్లా నాయకులు దుగ్గిరాల శ్రీనివాస్ మోహన్ డిమాండ్ చేశారు.
మంగళవారం సాయంత్రం ఏలూరు ఆర్ఆర్ పేటలో ఉన్న ఇండియన్ బ్యాంక్ వద్ద యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో వివిధ జాతీయ బ్యాంకుల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎఫ్ బియు నాయకులు డి శ్రీనివాస్ మోహన్, ఎం లక్ష్మణరావు, విమల్, ఎస్ శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల పట్ల, బ్యాంకులు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నదని వారువిమర్శించారు. జాతీయ బ్యాంకులను కొన్ని బ్యాంకులుగా విలీనం చేస్తూ పేదలకు, రైతులకు, సామాన్యులకు, చిన్న చిన్న వ్యాపారస్తులకు బ్యాంకింగ్ సేవలను దూరం చేస్తూ కార్పొరేట్లకు అనుకూల విధానాలను కేంద్ర ప్రభుత్వం వహిస్తుందని వారు పేర్కొన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా 1969లో బ్యాంకులను జాతీయం చేయటం జరిగిందని, జాతీయంగా ఉన్న బ్యాంకులను మరల ప్రైవేటీకరణ కు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వారు విమర్శించారు. బ్యాంకు ఉద్యోగులపై ఉన్న ఒత్తిడులను తగ్గించే విధంగా వారానికి ఐదు రోజులు పని దినాలు కల్పించాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కేంద్ర ప్రభుత్వాన్ని గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయని, అయినా కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగుల డిమాండ్ ను పట్టించుకోకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని వారు పేర్కొన్నారు.

## సీనియర్ రాజకీయవేత్త కరాటం జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే చిర్రి దంపతులు,



**జంగారెడ్డిగూడెం-మేజర్ న్యూస్ :**జంగారెడ్డి గూడెంలో నివసిస్తున్న మాజీ డిసిసిబి చైర్మన్, సీనియర్ రాజకీయవేత్త కరాటం రాంబాబు పుట్టినరోజు వేడుకల్లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా కరాటం రాంబాబు రాజకీయ జీవితంలో ఎన్నో విలువైన సేవలు అందించారని అన్నారు. వారి అనుభవం నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయుష్షు, ఆరోగ్యం, మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి జనసేన పార్టీ ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య, కొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్, మన్నిడి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

## రెండవ తేదీ నుండి పోలమూరులో రీ సర్వే

**పెనుమంత్ర, మేజర్ న్యూస్ :**పెనుమంత్ర మండలం పాలమూరులో జనవరి2 తేదీ నుండి భూమి రీ సర్వే నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ వై రవికుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పెనుమంత్ర మండలం పాలమూరులో పంట భూములు కలిగిన రైతులతో కౌలుదారులతో సమావేశం నిర్వహించారు నాలుగు టీములుగా 82 రోజులపాటు 912 ఎకరాలు భూమి రీ సర్వే చేసి రికార్డును పరిశీలించి భూఆ స్వామి ఆధీనంలో ఉన్న భూమి సర్వే చేసి చూపడం జరుగుతుందని అలాగే పూర్వీకుల నుండి సంక్రమించిన భూములకు సంబంధించి భూ దస్తావేజులు, ఒప్పంద పత్రాలు రిజిస్ట్రేషన్ పత్రాలను సిబ్బందికి చూపించాలని భూ యజమానులను తాసిల్దార్ కోరారు. ఏమైనా తేడాలుంటే మూడు దశల్లో ఫిర్యాదు చేసుకోవచ్చని తాసిల్దార్ తెలిపారు. రైతులందరూ రీసర్వేకి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు రైతులు కౌలు రైతులు రెవిన్యూ అధికారులు సర్వేర్లు పాల్గొన్నారు.

## ముగ్గురు అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** అనారోగ్యం బారినపడి వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించే ఆపద్భాంధవుడు మా నాయకుడు దెందులూరు ఎమ్ ఎల్ ఏ చింతమనేని ప్రభాకర్ అని పెదవేగి మండల టిడిపి అధ్యక్షులు,ఈడ్పుగంటి అనీల్,పెదవేగి సొసైటీ అధ్యక్షులు తాతా సత్యనారాయణ అన్నారు,పెదవేగిలో వారం అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురు బాధితులకు ఎమ్ ఎల్ఏ చింతమనేని ప్రభాకర్ ఆదేశాలమేరకు సి ఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను తాతా సత్యనారాయణ,ఈడ్పుగంటి అనీల్ ల చేతుల మీదగా పంపిణీ చేశారు.